Blueprint (2024-25)

Subject - Telugu
(107)Class: XII

Time: 3 Hrs. Max Marks: 80m

Section – A

1. Two are given write any one 6×1m=6m

Aparichita gadyaamsam. (MCQ)

Aparichita gadyaamsam. (MCQ)

2.Two are given write any one 6×1m=6m

Aparichita gadyaamsam. (MCQ)

Aparichita gadyaamsam. (MCQ)

Section – B

3. Chandasu (MCQ) Seven are given write any six 6×1m=6m

4.Alankaralu (MCQ) Seven are given write any six 6×1m=6m

5.Translation (English to Telugu) 1×5m=5m

Section – C

6. Samanya Vyasalu – Four are given write any one 1×6m=6m

Section – D

7. Long Answer (Prose) Three Questions are given write any two 2×5m=10m

8. Sandarbham (Prose) Two Questions are given write any one 1×4m=4m

9. Pratipadartham (Poetry) Two are given write any one 1×6m=6m

| | |
|---|---|
| 10. Long Answer (Poetry) Two are given write any one | 1×5m=5m |
| 11. Sandarbham (Poetry) Two Questions are given write any one | 1×4m=4m |
| 12. Upavachakam (Long Answer) Two are given write any one | 1×6m=6m |
| 13. Kavula Charitra – (Long Answer) Two are given write any one | 1×6m=6m |
| 14. Kavula Charitra – (Short Answer) Three are given write any one | 1×4m=4m |

## Internal Assessment

| | |
|---|---|
| Periodic Test | 5 marks |
| Multiple Assessments | 5 marks |
| Notebooks | 5 marks |
| Student Enrichment Activities | 5 marks |
| | Total: 20 marks |

Sample Question Paper 2024 - 25

Class XII Telugu (Code 107)

Marks 80 Time 3 hours

---

The Question Paper will be divided into four sections:

| | |
|---|---|
| Section A. Reading Comprehension. | 12 Marks. |
| Section B. Grammar. | 12 Marks. |
| Section C Writing. | 11 Marks. |
| Section D Literature and History of Telugu Literature. | 45 Marks. |

---

భాగము. ఎ

1) కింది గద్యాంశములను చదివి ఏదైనా ఒకటి ఎన్నుకొని అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు వ్రాయండి 6×1=6

అ) రైతు ప్రజలకు భోజనం పెట్టేవాడు. ప్రకృతిని నమ్ముకొని తన చెమటను చిందించి వ్యవసాయం చేసేవాడు. ఒకవైపు కరువుకాటకాలతో అల్లాడిన రైతు, మరో వైపు తన చుట్టూ ఉన్న కుటుంబం, అధికారులు, భూస్వాముల వలన కూడా ఇబ్బందులు పడ్డాడు.' ఏటికేతం బట్టి' అనే గేయం నైజాముల పాలనలో తెలంగాణ ప్రాంతంలోని ఒక రైతు దీనావస్థకు అద్దం పడుతుంది. ఏటికి ఏతం పెట్టి, ఎంతో కష్టపడి ఒక రైతు వెయ్యి పుట్ల వరి పండించాడు. అయినా అతనికి తినటానికి ఒక్క మెతుకు కూడా మిగలలేదు. కనీసం గంజిలో కూడా ఒక్క మెతుకు ఎరుగడు. తినటానికి తిండి దొరకని దీన అవస్థలో రైతు ఉన్నాడని అర్థం. కారణం ఆనాటి పాలకులు అయిన ప్రభువులకు, కొంత గ్రామంలోని అధికారులకు, కొంత పన్నుల కింద చెల్లించవలసి ఉండేది. అదేవిధంగా అప్పులు ఇచ్చిన భూస్వాములకు అప్పు కింద మరికొంత, దానితో రైతు పండించిన ధాన్యం అయిపోయి రైతుకు కన్నీరే మిగిలింది. పొలం పని నుంచి వచ్చి కాళ్లు, చేతులు కడుక్కొని కట్ట మీద కూర్చున్న రైతును కాకి తన్ని వెళ్ళిపోయింది. ఇక్కడ కాకి అనే మాట గ్రామ అధికారిని సూచిస్తుంది. అంతే కాదు కాకి పిల్ల కూడా తన్నిపోయిందిట. అంటే గ్రామంలో చిన్న చిన్న అధికారులు కూడా రైతును భాధించారని భావం. కాకి వలే అధికారుల పెత్తనం సాగిందని అర్థం. సాధారణంగా పశు వులకు దెబ్బతగిలినప్పుడు లేదా గాయంతో బాధపడుతూ ఉంటే కాకి దాని పై వాలి ముక్కుతో పొడవటం చూస్తూ ఉంటాం. ఇక్కడ కూడా బాధల్లో ఉన్న రైతును గ్రామ అధికారులు ఈ విధంగా బాధించారని అర్థం.

గ్రామంలో పొలం, రైతు తాను పడ్డ బాధలకు తట్టుకోలేక పొయ్యి దగ్గర కూర్చుంటే పిల్ల తన్ని పోయిందిట. ఆ తరువాత భార్య పోరాడి కొట్లాడింది. భార్య మాత్రమే కాదు ఆ పిల్ల కూడా తన్నిపోయిందని చెప్పటంలో రైతు చులకన అవుతున్న దృశ్యం కళ్లకు కనపడుతుంది .సంపాదనే లేని రైతుకు ఇంట్లో విలువ లేదని, భార్యతో పాటు పిల్లలు కూడా లెక్కచేయని విషయం అర్థమవుతుంది. ఈ విషయం రైతును ఎంతగానో బాధించింది. ఇవి ఏవి పట్టించుకోకుండా చుక్కలు ఉండగానే పొద్దునే లేచి బొక్కెన ఎత్తుకొని పొలం దగ్గరికి బయలుదేరిన రైతు బొక్క బోర్లా పడ్డాడు. అతని ప్రక్క ఎముకలు విరిగినాయి. ఇన్ని సమస్యలతో సతమతమవుతున్న రైతు నిస్సత్తువతో తాను పుట్టిన నాడే చావక పోతిని అని బాధపడ్డాడు .

i. రైతును తన్ని పోయినది

A) ఎద్దు, ఎద్దు పిల్ల B) కాకి, కాకి పిల్ల.

C) గాడిద, గాడిదపిల్ల D) గద్ద, గద్ద పిల్ల.

ii. శ్రామికుడు లేచిన వేళ.

A) నడిరాతిరి. B) ఉదయం తర్వాత.

C) తెల్లవారుజామున. D) చుక్క పొద్దున వేళ

iii. బొక్క బోర్లా పడిన వారు.

A)శ్రామికుడు B)కామందు

C)వ్యాపారవేత్త. D)పారిశ్రామికవేత్త

iv.'ఏరు ' అనే పదానికి అర్థం

A) నది B) జలపాతం C)చెరువు. D) సముద్రం

v. పై అంశం ఎవరి గురించి చెబుతున్నది?

A) ఒక రైతు దీనావస్థను B) కామందు దీనావస్థను.

C) వ్యాపారస్తుని దీనావస్థను D) ఉద్యోగస్తుని దినావస్థను

vi. పశువుల వంటిపై ఏర్పడిన గాయాన్ని కాకులు పొడుస్తూ ఉంటాయి. ఈ సందర్భంలో ఏ సామెత గుర్తుకు వస్తుంది?

A) ఇంట్లో ఈగల మోత బయట పల్లకీల మోత

B) ఇల్లలకగానే పండుగ కాదు.

C) ఎద్దుపుండు కాకికి ముద్దు.

D) కాకి పుండు ఎద్దుకు ముద్దు.

ఆ) అంబేద్కర్ గొప్ప వక్త. ఒక విషయం మీద చర్చ జరుగుతున్నప్పుడు ఎక్కడెక్కడి విషయాలు ఉదహరించే వాడు. పురాణాల నుండి, పాశ్చాత్య విజ్ఞానం నుండి, పాత విషయాలని కొత్త అర్థాలతో చెప్పేవాడు. అసెంబ్లీలో ఆయన మాట్లాడడానికి ముందు పరిస్థితికి, తరవాత పరిస్థితికి చాలా తేడా ఉండేది. ఎంతటి విషమ సమస్యనైనా చిక్కు తీసి, విడమరిచి శ్రోతలకు నచ్చ చెప్పే నేర్పు, ప్రతిభ ఆయన సహజ గుణాలు. ఆయన మాట్లాడుతుంటే ఒక గ్రంథాలయంలో తిరుగాడుతూ, ఉన్నట్లే శ్రోతలకు ఉండేదట. ఆయనతో ప్రసంగాలు విజ్ఞానదాయకంగా ఉండేవి. అంబేద్కర్ కార్యవాది, క్రియాశీలి, నిమ్నజాతుల ఉద్ధరణ ఆయన ఊపిరి. భావనాశక్తికి సంకల్ప బలం, అనుభవం, విజ్ఞానం తగిన పాళ్ళలో సమకూరితే ఎంతో గొప్ప కృషి జరగ గలదు అని, చరిత్రలో ఎన్ని మార్పులు వస్తాయో అన్నదానికి ఆయన జీవితమే నిదర్శనం. బాల్యంలో విన్న పురాణగాథలు, కబీర్ సూక్తులు బుద్ధుని జీవిత చరిత్ర, మహాత్మా పూలే జీవితం, ఆయనను ప్రభావితం చేశాయి. కులం కారణంగా చిన్నతనం నుండి సమాజం చూపిన చిన్న చూపును భరించి సంకల్పబలంతో అన్ని ఆటంకాలను, అధిగమించి పాశ్చాత్య విద్యతో తేజస్సంపన్నుడై తన జాతికి కొత్త వెలుగును చూపిన మేధావులైన రాజకీయ నేతల్లో అంబేద్కర్ ఆఖరి తరానికి చెందినవాడు. భారతదేశ సంస్కృతి సౌరభాలను మరింత విశాలం చేసిన రేనడే, ఠాగూర్, బండార్కర్, తిలక్, రాజా రామ్మోహన్ రాయ్‌ల కోవకు చెందిన వాడే అయినా అంబేద్కర్ కార్యరంగం వేరు. ఈయన ఉద్యమం ఒక ఉప్పెన. విధి క్రూరత్వాన్ని, అట్టహాసాన్ని, వికృత చేష్టలను సహించి తుఫాన్ లో చిక్కుకున్న నావికుని వలె ఆయన పోరాడాడు. అవసరమైనప్పుడు అంత నిర్దయగా వ్యవహరించేవాడు. నిజానికి ఆయన చాలా శాంత స్వభావం కలిగిన వాడు. పచ్చిక వలె మృదువైన వాడు. ఏ మనిషి ప్రేమకు, ద్వేషానికి అతీతుడు కాదు. కొందరికి తీవ్రమైన అభిప్రాయాలు ఉంటాయి. ప్రేమించినా, ద్వేషించినా వారు పరిధులు దాటి పోతుంటారు. అంబేద్కర్ ఆవేశపరుడు. అన్యాయాన్ని, అక్రమాన్ని, దౌర్జన్యాలను తీవ్రంగా ద్వేషించేవాడు. వాటికి ఆశ్రయమిచ్చిన వారిని కూడా ద్వేషించేవాడు. న్యాయం, ధర్మం అంటే ఆయనకు ఆసక్తి. బాల్య జీవితము, అనుభవించిన అవమానాలు, తిరస్కారాలు ఆయనను ఆవేశపరుడుగా చేశాయి.

**ప్రశ్నలు:**

i) అంబేద్కర్ సహజ గుణాలేవి?

A) పాత విషయాలను కొత్త అర్థాలతో చెప్పడం

B) విషమ సమస్యనైనా విడమర్చి చెప్పలేకపోవడం

C) శ్రోతలకు విసుగు కలిగేలా చెప్పడం

D) అసత్యాన్ని నమ్మేలా చెప్పడం

ii. అంబేద్కర్ ను ప్రభావితం చేసినవి ఏవి?

A) సమాజం చూపిన చిన్న చూపు B) పాశ్చాత్య విజ్ఞానం

C) కబీర్ సూక్తులు, బుద్ధుని జీవిత చరిత్ర D) మహాత్మా గాంధీ జీవితం, పురాణాలు

iii.బుద్ధుడు. భారతదేశ సంస్కృతీ సౌరభాలను విశాలం చేసిందెవరు?

A) కబీరు B) తిలక్ C) పూలే D)బుద్ధుడు

iv. అంబేద్కర్ ఆవేశానికి కారణాలేవి?

A) అన్యాయం, అక్రమం.

B) ప్రేమ, ద్వేషాలు

C) దౌర్జన్యాలు, దోపిడీలు.

D) బాల్య అనుభవాలు, అవమాన, తిరస్కారాలు

v. అంబేద్కర్ ఊపిరి ఏది?

A) భాష ఉద్ధరణ B) సంస్కృతి ఉద్ధరణ

C) నిమ్నజాతుల ఉద్ధరణ. D) పురాణ గ్రంథాల ఉద్ధరణ.

vi. ‘ తిరస్కారం ‘ వ్యతిరేకపదం?

A) నమస్కారం B) అతిరస్కారం. C) నిరంగీకారం D) అంగీకారం

2. క్రింది గద్యాంశములను చదివి ఏదైనా ఒకటి ఎన్నుకొని అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు వ్రాయండి 6×1=6

అ) ఏడవ నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ 1911లో రాజుగా బాధ్యతలు చేపట్టాడు. ఇతని పాలన ప్రజలకు ప్రాణాంతకంగా మారింది. వారి ధన, మాన, ప్రాణాలకు ముప్పు వాటిల్లింది. సంస్కృతి, సాంప్రదాయాలపై ఉక్కుపాదం మోపింది. ఇతర మతస్థుల వేష, భాషలు నిర్లక్ష్యానికి గురయ్యాయి. బలవంతంగా మతమార్పిడులు, అణచివేతలు జరిగాయి. ఈ దమనకాండను భరించలేని ప్రజలు ఎదురు తిరిగారు. సమర్థులైన నాయకులు వెన్నంటి నడిచారు. నిజాం రాజును గద్దె దింపడమే వీరి ఏకైక లక్ష్యం. భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా

రైతు కూలీలను ఏకంచేసి పోరాటం చేయడంలో కమ్యూనిస్టుల పాత్ర ప్రముఖం అయింది, నిజాం విమోచన ఉద్యమంలో భాగంగా "గ్రంథాలయోద్యమం" రూపుదిద్దుకుంది. ప్రజలను చైతన్యవంతులను చేసే విజ్ఞాన ఉద్యమంగా సాగి, నిజాంకు పక్కలో బల్లెం అయింది. 1901 హైదరాబాదులో "శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయం", 1904 హన్మకొండలో "రాజ రాజ నరేంద్ర ఆంధ్ర భాషా నిలయం", 1905 సికింద్రాబాదులో "ఆంధ్ర సంవర్ధిని గ్రంథాలయం" రూపుదిద్దుకున్నాయి. గాడిచర్ల హరిసర్వోత్తమరావు, కొమర్రాజు లక్ష్మణరావు, సురవరం ప్రతాపరెడ్డి, మాడపాటి హనుమంతరావు, ఆదిరాజు వీరభద్రరావు ప్రభృతులు దీనికి కీలక పాత్ర పోషించారు. ఊరూరా గ్రంథాలయాల స్థాపనకు నడుంబిగించారు. నిజాం పాలనకు ఇది గొడ్డలిపెట్టు అయింది. ఇలా ప్రజలు సామాజిక విషయాలపై చైతన్యవంతులు అయితే పీఠానికి ముప్పువస్తుందని నిజాం దీనిపైన కూడా ఆంక్షలు విధించాడు. నాయకుల మనసులో స్వతంత్ర కాంక్ష పడగవిప్పినది.

**ప్రశ్నలు :**

i) ' ఉక్కుపాదం' .... ఈ జాతీయం అర్థాన్ని గుర్తించండి.

A) అణచివేయు B) పునరుద్ధరించు C) అనాదరణ D) పెద్దపాదం

ii) రైతు కూలీలకు సహాయం చేసింది ఎవరు?

A) ప్రజలు B) నాయకులు

C) భూస్వాములు D) కమ్యూనిస్టులు

iii) ఆంధ్ర సంవర్ధిని స్థాపన ఎప్పుడు జరిగింది?

A) 1911 B) 1905 C) 1901 D) 1904

iv) ఈ క్రింది వానిలో జాతీయం ఏది?

A) అబద్ధంచెప్పు B) గొడ్డలి పెట్టు.

C) పళ్ళుబిగించి D) ప్రేమతో చెప్పు

v) నిజాం పాలనకు గొడ్డలిపెట్టు అయినది ఏది?

A) ప్రజల చైతన్యం B) అణచివేత, దమనకాండ

C) గ్రంథాలయ స్థాపన D) రైతు ఉద్యమం.

vi) రాజరాజ నరేంద్ర ఆంధ్రభాషా నిలయం ఎప్పుడు స్థాపించబడింది?

A) 1901 B) 1911 C) 1904 D) 1905.

ఆ) 11 సంవత్సరాల కుమార్తె తన తండ్రితో కలిసి దేవాలయానికి వెళ్ళింది. దైవానికి నమస్కరించి వచ్చి, ఒక పక్కన కూర్చుని ఉన్నప్పుడు తన తండ్రితో ఇలా అన్నది. "నేను ఇకపై ఆలయానికి రాను." వెంటనే తండ్రి ఇలా అడిగాడు. "ఎందుకో నేను తెలుసుకోవచ్చా"? ఆ అమ్మాయి ఇలా అన్నది " భగవంతునికి సేవచేయడం మరియు భజనల్లో సమయం గడపడం కోసం మనం ఇక్కడికి వస్తున్నాం. కాని నాకు ఇక్కడ అందరూ కపట భక్తులు గానే గోచరిస్తున్నారు. దేవాలయానికి వచ్చిన తరువాత కూడా వారు తమ హస్తవాణుల (మొబైల్ ఫోన్స్) తోనే కాలక్షేపం చేస్తున్నారు. వారి మనస్సు, దృష్ఠి మొత్తం హస్తవాణుల మీదే నిమగ్నమై ఉంటున్నాయి. వీరు కేవలం కపటులు మాత్రమే. వీరందరినీ చూసిచూసి నేనుకూడా అలానే అవుతానేమో అనే భయం కలుగుతోంది. అందుకే నేను ఇకపై ఆలయానికి రాదల్చుకోవడం లేదు" అని చెప్పింది కుమార్తె.

తండ్రి ఏకాగ్రతతో విన్నాడు. ఆపై ఇలా అన్నాడు. "సరే నీ చివరి నిర్ణయం తీసుకునే ముందు నాకోసం ఒక చిన్న పని చేయగలవా? అని అన్నాడు. " సరే చెప్పండి " అని అన్నది. తండ్రి ఇలా చెప్పాడు."దయచేసి ఒక గాజు గ్లాసునిండా నీళ్ళు తీసుకుని ఆలయం చుట్టి రావాలి. ముఖ్యంగా వీళ్ళందరి మధ్యలో నుండీ నడచి వచ్చినా కూడా నీళ్ళు ఏమాత్రం కిందపడకుండా రావాలి." అన్నాడు. కుమార్తె అందుకు అంగీకరించింది.

అప్పుడామె తండ్రి చెప్పినట్లు గుడి చుట్టూ తిరిగి వచ్చి "చూశారా ! ఒక్క చుక్క నీరుకుడా కింద పడలేదు మీరు చెప్పిన పనిని నేను విజయవంతంగా చేయగలిగాను" అప్పుడు తండ్రి కూతురును అభినందించి, ఆమెను మూడు ప్రశ్నలు అడిగాడు.

1. నీవు గ్లాసుతో వెళ్ళినప్పుడు అక్కడి వారిలో ఫోన్‌లో మాట్లాడుతుండగా చూశావా?
2. ఎవరైనా చెడు మాటలు చెప్పుకుంటూ కాలక్షేపం చేయడం ఈ సారి నువ్వు చూశావా?
3. ఎవరైనా కపట నాటకాలు ఆడుతూ కాలాన్ని వృధా చేయడం గమనించావా?

ఆమె ఇలా చెప్పింది " నేను ఏమి చూడలేదు. నేను నా దృష్టిని గ్లాసు, మరియు అందులోని నీటిపైనే నిలిపాను. నీళ్ళు ఒక్క చుక్క కూడ పోలేదు. మిగతవారిని నేను గమనించలేదు". అతను కూతురితో ఈ విధంగా అన్నాడు." నీవు దేవాలయానికి వెళ్ళినప్పుడు కేవలం భగవంతునిపైనే దృష్టిని నిల్పి ఆయనతో మమేకం అవడానికి ప్రయత్నించాలి. అలా గనుక నీవు చేయగలిగితే వీరెవరూ నీ దృష్టికి రారు. పైగా నీవంటి వారిని చూసి వారు కూడా క్రమంగా మారవచ్చు. అచంచలమైన భక్తి, నిరంతర ఏకాగ్రత మాత్రమే మనల్ని భగవంతునికి చేరువ చేస్తాయి. జీవితాన్ని ఉన్నత పథంలో నడిపిస్తాయి. దేవాలయంలో గడపవలసిన విధానాన్ని తెలిపినందుకు తండ్రికి ఆమె ధన్యవాదాలు తెలిపింది.

**ప్రశ్నలు:**

i) తండ్రితో మాట్లాడే ముందు కుమార్తె ఏమి చేసింది ?

A) ప్రదక్షిణం చేసింది. B) దైవానికి నమస్కరించి వచ్చింది.

C) హస్తవాణితో మాట్లాడే వారిని గమనించింది

D) కపటనాటకాలు ఆడే వారిని చూసింది.

ii) కుమార్తె ఎందుకు తిరిగి ఆలయానికి రాకూడదని భావించింది?

A) ఎవరిలోనూ ఏకాగ్రత గమనించ లేదు కాబట్టి

B) భక్తి భావం ఎవరిలోను కనిపించ నందున

C) భక్తులు పెక్కురు ఆలయంలో కనిపించినందున

D) పూజారి సక్రమంగా పూజ చేయించనందున

iii) గ్లాసులో నీళ్ళు ఒక్క చుక్క కూడా కింద పడక పోవడానికి కారణం

A) తండ్రి చెప్పిన మాటలు పూర్తిగా అనుసరించడం మూలాన

B) ఆమె ఏకాగ్రత మూలాన

C) అక్కడవారి నందరిని గమనిస్తూ ఉండటం చేత

D) నీళ్ళగ్లాసుతో తిరగడమే భక్తితత్వమని గ్రహించడం వల్ల

iv) తండ్రి నీళ్లు ఒక్క చుక్క కూడా కింద పడకూడదని చెప్పడంలో గల ఆంతర్యం

A) ఆ అమ్మాయి శరీర శక్తిని తెలుసు కోవడం కోసం

B) తన కూతురు భక్తిని విలువ కట్టడం కోసం

C) భజనల్లో సమయం గడపడం కోసం

D) ఏకాగ్రతలో గల మర్మాన్ని తెలియజేయడం కోసం.

v) చివరిగా తండ్రి కూతురుకు ఏమి చెప్పాడు?

A) ఏకాగ్రతతో అందరినీ గమనించాలి.

B) సమన్వయ దృష్టిని కలిగి ఉండాలి.

C) కేవలం భగవంతునిపైనే దృష్టి సారించి మమేకం కావాలి.

D) దేవాలయంలో గడపవలసిన పద్ధతిని తెలపడం

vi) తండ్రికి ధన్యవాదాలు ఎందుకు తెలిపింది?

A) తండ్రి తనను దేవాలయం చుట్టూ ప్రదక్షిణ చేయమన్నందుకు

B) దైవానికి నమస్కరించమన్నందుకు

C) దేవాలయంలో గడపవలసిన విధానాన్ని తెలిపినందుకు

D) దేవుడిని మొక్కుకోమన్నందుకు

**భాగము - బి**

3. ఈ క్రింది వాటిలో **ఏవైనా 6 ప్రశ్నలకు** సమాధానాలు రాయండి. 6×1=6

i) చంపకమాల వృత్త పద్యంలో యతి ఎన్నో అక్షరం ?

A) 14 B) 11 C) 13 D) 10

ii) రెండు, నాలుగు పాదముల యందు ఐదు సూర్యగణములు గల పద్యమేది?

A) కందం. B) ఆటవెలది. C) తేటగీతి. D) ఉత్పలమాల.

iii) మత్తేభ వృత్త పద్యంలో గల గణాలు ఏవి?

A) స, భ, ర, న, మ, య, వ B) భ, ర, న, భ, భ, ర, వ

C) న, జ, భ, జ, జ, జ, ర, D) మ, స, జ, స, త, త, గ

iv) నాల్గవ గణాద్యక్షరం యతి గల పద్యమేది ?

A) మత్తేభం B) ఆటవెలది. C) తేటగీతి D) బి, సి

v) తేటగీతి దేనికి చెందనిది.

A) వృత్త పద్యము B) జాతి., C) ఉపజాతి. D) ద్విపద

vi) ఏకాక్షర గణము గల వృత్త పద్యమేది?

A) శార్దూలం. B) మత్తేభం. C) ఉత్పలమాల. D) చంపకమాల

vii) ఆది గురువుగా గల గణము ఏది?

A) మగణం. B) రగణం C) భగణం. D) తగణం.

4. ఈ క్రింది వాటిలో ఏవైనా ఆరు ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 6×1=6

i) శ్లేషాలంకార లక్షణం

A) ఒక పదానికి అనేకార్థాలుంటాయి. B) ఒకే అర్థం ఉంటుంది

C) అసలు అర్థం ఉండదు. D) వ్యతిరేకార్థం ఉంటుంది.

ii) " ఆ ఏనుగు నడిచి వచ్చే కొండ యా అన్నట్లు ఉన్నది" ఇది ఏ అలంకారానికి ఉదాహరణ

A) ఉత్ప్రేక్ష. B) స్వభావోక్తి.

C) రూపక. D) అతిశయోక్తి

iii) సామాన్యమును విశేషము చేతను, విశేషమును సామాన్యము చేతను సమర్థించిన యెడల.

A) అర్థాంతరన్యాస. B) రూపక

C) ఉపమ. D) అతిశయోక్తి

iv) 'అవర్ణ్యము'అనగానేమి?

A) ఉపమానం. B) సమాన ధర్మం

C) ఉపమా వాచకం. D) ఉపమేయం

v) క్రింది వానిలో రూపక అలంకార లక్షణం

A) ఉపమాన ఉపమేయ ములకు సాదృశ్యము చెప్పుట

B) "ఉపమాన ఉపమేయములకు అభేదము చెప్పుట"

C) ఉన్నదానిని అధికం చేసి చెప్పుట.

D) ఒక క్రమాన్ని అనుసరించి చెప్పుట.

vi) నల్ల కలువల జంట నుండి వాడి బాణాలు వెలువడుతున్నాయి.

ఇందులో ఏ అలంకారం ఉంది.

A) ఉపమాలంకారం B) అతిశయోక్తి

C) క్రమాలంకారం D) అర్థాంతరన్యాసాలంకారం

vii.) " పల్లవి నాట్యం, మయూర అభినయంలా చూపరులను ఆకట్టుకుంది" ఇందులో ఉపమేయం ఏది?

A) పల్లవి B) పల్లవి నాట్యం

C) మయూరం. D) అభినయం

5) ఈ కింది ఆంగ్ల గద్యాంశమును తెలుగులోనికి అనువదించండి. 1×5 = 5

Here is a story about a reed and an oak tree which tells us not to rely on strength. A reed, got into an argument with an oak tree. the oak tree boasted about its own strength, claiming that it could stand firm even against the strongest wind. Not satisfied with this, She criticized the reed for being week since it swayed even in the lightest breeze. just then, the wind begin to blow very fiercely the oak tree was approotedand toppled over, while the reed was left bent but unharmed.

**భాగము – సి**

6) ఈ కింది వాటిలో ఏదైనా **ఒకదానిని** గురించి 200 పదాలకు మించని వ్యాసం రాయండి.

1× 6 = 6

i) అంతరక్షణ పరిశోధనలు – భారతదేశ ప్రగతి.

ii) నిరుద్యోగ సమస్య

iii) జలవనరుల సంరక్షణ

iv) జాతీయ సమైక్యత

**భాగము – డి**

7) ఈ కింది వాటిలో **ఒక దానికి** అర్థ సందర్భాన్ని వివరించండి. 1× 4 = 4

i) "ఇప్పటికినీ ముందు చెప్పి ఆటకట్టించగల ప్రజ్ఞావంతులు తెలుగుదేశంలో అనేకులున్నారు "

ii) "ఇది బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకమైన వేదిక కాదు "

8) కింది వాటిలో **రెండు ప్రశ్నలకు** సమాధానాలు రాయండి. 2×5=10

i) వేమన నీతులను వివరించండి ?

ii) తెలుగులో వచ్చిన జాతీయోద్యమ కవిత్వాన్ని వివరించండి?

iii) చాటు పద్యాలలో ప్రజాజీవనాన్ని వివరించండి?

9) క్రింది వానిలో **ఒక పద్యానికి** ప్రతిపదార్థ తాత్పర్యాన్ని వ్రాయండి 1×6 = 6

i) రాముని డాగురించి, నేను రావణుడెత్తుక వచ్చు వేళ, నీ
హేమ విభూష ణావళుల నేర్పడ ఋశ్య మహాద్రి వైచినన్
మే మవి తీసి దాచితిమి మీ పతి యచ్చటి కేగుదేరగా
దామరసాప్త నందనుడు దానవి సూపిన సూచి మెచ్చుచున్

ii) 'గొన కొని వీడు నీకును శకుంతలకుం బ్రియ నందనుడు సే
కొని భరింపు మీతని శకుంతల సత్యము వలికే సాధ్వి స
ద్వినుత మహా పతివ్రత వివేకముతో నని దివ్యవాణి దా
వినిచె ధరాధినాథునకు విస్మయమందగా దత్సభా సదుల్

10) క్రింది వానిలో **ఒక దానికి** అర్థ సందర్భం వ్రాయండి. 1×4 = 4

i) " కోకిల మేధం సాగుతున్నది "

ii) " తెలుగు పాటల ఊపిరి తొక్కుతున్న – వ్యాపార విద్యాలయాలు "

11) క్రింది వానిలో **ఒక ప్రశ్నకు** సమాధానం వ్రాయండి. 1×5 = 5

i) సీత తన సందేశాన్ని హనుమతో ఏమని వివరించింది?

ii) మనిషిలో ఏ విధంగా చైతన్యం వస్తుందని అద్దేపల్లి చెప్పాడు?

12) క్రింది వాటిలో **ఒక ప్రశ్నకు** సమాధానం వ్రాయండి. 1×6 = 6

i) ' గవేషణ' నాటిక ద్వారా ' శ్రీ శ్రీ ' సమాజంలో ఆశించిన మార్పు తెలపండి ?

ii) ' ఆశ ఖరీదు అణా 'లో కృష్ణవేణి పాత్ర స్వభావాన్ని విశ్లేషించండి?

13) క్రింది వాటిలో **ఒక ప్రశ్నకు** సమాధానం వ్రాయండి. 1× 6 = 6

i) శతక లక్షణాలు తెలిపి ఏదైనా ఒక భక్తి శతకాన్ని పరిచయం చేయండి ?

ii) తెలుగు నవలా స్వరూప స్వభావాలు, వర్గీకరణను గూర్చి వ్రాయండి?

14) క్రింది వాటిలో **ఒక ప్రశ్నకు** సమాధానం వ్రాయండి. 1× 4 = 4

i) పెద్దన గారి రచనా చాతుర్యాన్ని వివరించుము?

ii) శ్రీశ్రీ గారి రచనా శైలి సమాజ చైతన్యానికి ఉపకరించిన విధమును తెలుపుము?

iii) తిరుపతి వేంకట కవుల రచనా శైలిని పేర్కొనండి?